

# పృథ్వీసాగర్

ఆ రోజు శుక్రవారం కావడం వలన అమ్మ వారి దేవాలయం చాలా హడావుడిగా ఉంది. ఒక ప్రక్క పసుపుపచ్చని చీరెలు. మరో ప్రక్క ఆకుప చ్చ చీరెలు. ఇంకో ప్రక్క ఎరుపు చీరెలు. ఎటుచూ సినా స్త్రీ భక్తజనులంతా కన్నుల పండుగగా అమ్మ వార్కి ప్రార్థనలు చేస్తున్నారు. గుడిచుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్న పెళ్ళికాని అమ్మాయిలు, గుడి ముం గిట సాష్టాంగ ప్రణామాలు చేస్తున్న చిలకా గోరింక ల్లాంటి దంపతులు.

ప్రకృతిలోని రంగురంగుల అందాలన్నీ తన దోసిట్లోనే ఉన్నట్లు తెగ ఆనందపడిపోతున్నాడు మధు. శుక్రవారం వచ్చిందంటే చాలు సాయం త్రం నాలుగ్గంటలకల్లా అమ్మవారి గుడి ముంగిట వాలిపోతాడు. అక్కణ్నుంచి రాత్రి ఎనిమిది గంట లవరకూ మధు కళ్ళు హార్ట్ వర్క్ చేస్తూనే ఉం టాయి.

కళ్ళు మూసుకొని అమ్మవార్కి నమస్కరిస్తు న్న ఒక ప్రౌఢ మీద ఒక కన్నేసాడు మధు. మధు భాషలో చెప్పాలంటే ఆ ప్రౌఢను ఆంటీ అని చెప్పాలి. ఆ ఆంటీ నడుమున పడ్డ మడతలను చూస్తూ మధు ఎక్కడికో వెళ్ళిపోతున్నాడు.

ఈ లోపుగా మరో ఆంటీ గుడిచుట్టూ ప్రదక్షి ణలు వేయడం మధు కంట్లో పడింది. నడుస్తున్న ఆ ఆంటీ పిరుదులు పైకి క్రిందికి కొట్టుకోవడం మధు గుండె వేగం పెరగడం ఒకేసారి జరిగాయి. అప్పుడే మధు ప్రక్కగా వెళ్ళిన ఒక పెళ్ళికాని అమ్మాయి, ముప్పయి సెకన్లలో ఆ అమ్మాయి కొలతలు ఊహించేసాడు మధు. కానీ సాధారణం గా తొంభయి శాతం పెళ్ళయిన ఆంటీల మీదనే మధు చూపు పడుతుంది. ఆశపడ్డ ఆంటీని అం దుకోనిదే మధు మనసుకు విశ్రాంతి ఉండదు. ఏ రకంగానైనాసరే తను ఆశపడ్డ పొందును పొంది తీరుతాడు మధు.

ఈ విషయంలో అతని రూపం కూడా అతని కి ప్లస్ పాయింట్. ఉంగరాలు తిరిగిన జుత్తు, ఆరడుగుల పొడవు, కసరత్తుతో పోషించే బాడీ, రాజశేఖర్ మీసాల్లాంటి మీసాలు, చిరంజీవి స్టయి ల్‌లో ఇన్‌షర్టు— ఇవన్నీ ఆంటీల వేటకు అతని ఎరలు.

సాయంత్రం ఆరున్నర కావొస్తుంది. ఇంతలో గుడి గేటు ముందు ఒక మెరుపు. మధు చూపు ఆ మెరుపు మీద పడింది. ఒక్కసారి పరిసరాలను మరిచిపోయాడు. ఇప్పటివరకూ తను చూడని అందం. వయసు ముప్పయి ఉండొచ్చు. ఆమె ఒక్కో అడుగూ ముందుకు వేస్తూ గుడిలో ప్రవేశి స్తుంటే మధు గుండె వేగం పెరిగిపోతోంది. అతని హృదయ తీవాచీని ఆమె పాదాల క్రింద పరిచాడు.

ఆమె గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు పూర్తి చేసి, తిన్నగా అమ్మవారి దర్శనానికై గర్భగుడిలో ప్రవేశించింది.

ఆమె వెనకే మధు కూడా గుడిలోకి వెళ్ళాడు.

కళ్ళు మూసుకొని ప్రశాంతంగా, నిర్మలంగా అమ్మవార్కి నమస్కరిస్తోంది ఆమె.

ఆమె ప్రక్కనే నిలబడి దొంగభక్తితో అమ్మ వార్కి నమస్కరిస్తున్న మధు చూపు, ఆమె ఎదుం ఒంపునవున్న పాజాకైన 'తొవల'మీద నిలిచి ఉంది.

ఇంతలో అర్చకుడు రావడం, ఆమెకు ప్రసా దం ఇవ్వడం మధు ఈ లోకంలోకి రావడం జరి

గాయి.

వెనుదిరిగిన ఆమె— వేస్తున్న ప్రతి అడుగూ మధు హృదయం మీద వేస్తున్నట్లు అదో తీపి బాధ.

ఆమె వెనుకే వచ్చిన మధు ఎవరూ చూడకుండా చివుక్కున ఆమె ఎత్తయిన పిరుదుల్ని ఒక్కసారి తట్టాడు.

నిప్పులు కురిసే కళ్ళతో మధును చూసిందామె. 'క్షమించండి' అంటూ లెంపలేస్కున్నాడు మధు.

విసురుగా వచ్చి గుడి ముంగిటనున్న అరుగుపై కూర్చుందామె.

ఆమెకు రెండు గజాల దూరంలో కూర్చున్నాడు మధు.

చివాలున లేచి గేటు వైపుకు నడక సాగించింది.

ఆమెనే అనుసరిస్తూ వెళుతున్నాడు మధు.

ఆ గుడి వీధి దాటిన తర్వాత ఎడమ చేతి వేపుగా వున్న వీధిలోకి నడిచిందామె. ఆ వీధి చివరన ఉన్న ఒక డాబాలోకి గేటు తీస్కొని ప్రవేశించింది.

మధు ఆ ఇల్లు గుర్తు పెట్టుకున్నాడు.

అప్పటికే ఎనిమిది గంటలు కావస్తుంది. ఇంక డ్యూటీ అయిపోయిందనుకున్నట్లుగా మధు ఇంటి ముఖం పట్టాడు.

"ఏరా! తిరగడం అయిపోయిందా...!" మధు తల్లి ఆక్రోశం. వంగనాచి నల్లపిల్లిలా మెల్లగా భోజనం కానిచ్చేసి మంచం ఎక్కేసాడు మధు.

ఎదురుగా ఓ మెరుపు. ఆమె మధు శృంగార దేవత. 'ఏమిటి? ఇంత రాత్రివేళ ఒంటరిగా తన కోసమే వచ్చిందా!' మధు చివాలున లేచాడు.

ఆమెను చేరుకొని, అమాంతం కౌగిలించుకున్నాడు.

మధు రెండుచేతులూ ఎక్కడెక్కడ ఏం చేస్తున్నాయో అతనికే తెలియదు. దాదాపు ఆమె పరిస్థితి కూడా అంతే.

మధువులొలకబోసే ఆమె అధరాలపై ఉన్న సుమధుర సుగంధ ప్రసాదాన్ని ఆబగా ఆర్తిగా అందుకుంటున్నాడు మధు. పిచ్చెక్కించే ఆమె పిరుదులను మసాజ్ చేస్తున్నాడు మధు. వెర్రెక్కించే ఆమె నడుం ఒంపు దగ్గరి మడతలను ముగ్గుముగ్గు చేసేస్తున్నాడు. మత్తెక్కించే ఆమె గుండ్రని ఛాతీని తన మునివేళ్ళతో గిలిగింతలు పెట్టేస్తున్నాడు.

ఇంతలో ఊపిరి ఆడని ఆందోళన. గబుక్కున కళ్ళు తెరిచి చూసాడు.

ముక్కుపుటాల్నిండా దూది కమ్మేసింది. నోటి నిండా దూది దూరిపోయింది.

గబగబా ముక్కులో దూదిని, నోటిలో దూదిని బయటికి తీసేసాడు.

హమ్మయ్య... అని గట్టిగా ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నాడు.

అప్పుడు గమనించాడు పరిసరాల్ని.

చిందరవందరగా ఉన్న దుప్పటి, చిరిగిపోయిన తలగడ, మంచమంతా దూది మయం.

"ఇదంతా కలా!" అప్రయత్నంగా మధు నోటివెంట వచ్చిన మాటలవి.

రాత్రంతా పుష్పాల అధరాలపై మధువులను గ్రోలిన తుమ్మెదలను మేల్కొలుపుతూ తూరుపు కొండల్లోంచి లేలేత కిరణాల జాడ. ఆ జాడల అలజడిలో జన జీవన ప్రవంతి ఎవరి పనుల్లో వారు పడ్డారు.

మధు స్నానం చేసి నీట్‌గా డ్రెస్ అయ్యి అమ్మ పెట్టిన అరడజను ఇడ్లీలు లాగించేసి, మరొక్కసారి క్రాపు సరిచేస్కొని బైటికి వచ్చేసాడు. ఇంకేముంది...... తన శృంగార దేవత ఇంటి ముందు ఆగాడు.

గుండెల నిండా పీల్చుకున్న ఊపిరితో, అమాయక వదనంతో కాలింగ్ బెల్ బజర్ నొక్కాడు.

అప్పటికే పది గంటలు దాటేసింది కదా! అంకుల్ ఉండడని మధు ధైర్యం.

తలుపులు తెరుచుకున్నాయి— "ఎవరు కావాలి!" ఆమె నోటి నుండి ముత్యాల సరాల్లా మాటలు బయటికి వచ్చాయి.

మత్తయిన ఆమె కళ్ళ వంకే చూస్తున్న మధు ఈ లోకం విడిచి ఎక్కడికో వెళ్ళిపోయాడు.

"హలో! ఎవరు కావాలండీ!" మరోసారి రెట్టించిందామె... ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు మధు.

"ఆ... మీరే కావాలండి"

"వ్వాట్?"

"ఐ... వాంట్...... ఐ... వాంట్" నసుగుతున్నాడు మధు.

"మీతో ఒక విషయం చెప్పాలి... అదీ..."

మధు మాటలు పూర్తవకుండానే తలుపులు మూసుకున్నాయి.

"ఏవండీ ప్లీజ్" దయచేసి తలుపులు తియ్యండి.

"ఒక్క ఐదు నిమిషాలు నాతో మాట్లాడండి. నేను హేపీగా వెళ్ళిపోతాను. మరెప్పుడు మీ ఛాయలకు రాను" ప్లీజ్ తలుపు తీయండి" లోపల్నుంచి సమాధానం ఏమీలేకపోయేసరికి, మధు కాలింగ్ బెల్ బజర్ నొక్కి పట్టి అలాగే ఉంచాడు. కాసేపటికి అదీ మౌనం వహించింది. డిస్‌కనెక్ట్ చేసి వుంటుందేమోనని ఊహించాడు మధు.

చేసేది లేక వెనుదిరిగాడు.

పట్టువదలని విక్రమార్కుడిలా మర్నాడు అదే టైంకి వచ్చేసాడు. కాలింగ్ బజర్ నొక్కాడు. తలుపులు తెరుచుకున్నాయి.

"ఏయ్ మిస్టర్ నీ ఉద్దేశ్యం ఏమిటి? కటకటాలు లెక్కపెట్టాలనుందా? దీసీస్ లాస్ట్ వార్నింగ్ ...... గో... అవే" ఆమె స్పీడుగా అనేసింది.

"ఏవండీ... ప్లీజ్... మీతో ఒక్క అయిదు నిముషాలు నా మనసు విప్పి మాట్లాడనివ్వండి. ఆ తర్వాత మీకు కష్టిస్తే కాల్చెయ్యండి. ప్లీజ్ ఓన్లీ ఫైవ్ మినిట్స్."

ఆమెకు పరిస్థితి అర్థమైంది. ఇటువంటి రోగ్ మరెప్పుడూ ఎవరి వెంటా పడకూడదంటే వీడికి బ్రెయిన్ వాష్ చేసి తగిన గుణపాఠం చెప్పాలి నిశ్చయించుకుంది.

"సరే... లోపలికి రండి"

మధు ఆనందానికి అవధుల్లేవు.

కూర్చోమని సోఫా చూపించి, ఆమె మాత్రం లోనికి వెళ్ళింది.

కాలింగ్ బెల్ దగ్గర్నుంచి సోఫా వరకూ వచ్చినందుకు మనసులో తనను తానే అభినందించుకుంటూ బెడ్ వరకూ ఎలా వెళ్ళాలా అని ఎత్తుగడలు వేస్కుంటూ...... అప్రయత్నంగా ఆ గదిని పరికిస్తున్నాడు మధు.

వాల్ షెల్ఫ్‌లో ఆ భార్యాభర్తల ఫోటోలు చూసాడు మధు. ఒక్కసారిగా 'షాక్' తిన్నవాడిలా అతనికి తెలియకుండానే చివాలున లేచి నిలబడ్డాడు. గుండె వేగం పెరిగిపోయింది. నిలువెల్లా స్థాణువైపోయాడు. కారణం, ఆ ఫోటోలో ఉన్నది ......

"ఆరు సంవత్సరాల క్రితం ప్రేమించిన ప్రేయసి కోసం ఇల్లు వదిలిపోయిన తన అన్న'

ఇంతలో చేతిలో ట్రేతో కాఫీ పట్టుకొచ్చిన ఆమెకు మధుమూర్తి జాడ కన్పించలేదు.

ఇవాళనా...

"అమ్మా! ఒక షేర్ ధర్మం చేయి తల్లీ" వీధిలో అరుస్తున్నాడు బిచ్చగాడు.

"రోజూ అన్నం అడిగే వాడివిగా?!!" ఆశ్చర్యంగా అంది అన్నపూర్ణ.

"ఇవాళ నా పుట్టిన రోజు లెండి" సిగ్గుపడుతూ చెప్పాడు బిచ్చగాడు.

— కె.ఎస్. అహ్మద్, తుని.